బుధవారం 28.10.2026
# వాస్తవం డెయిలీ. కామ్
డిజిటల్ పత్రిక
ఉన్నది ఉన్నట్లుగా
ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి

### జ్ఞానేశ్ తప్పుకోవాలి..
## లేదంటే తప్పించాలి

**ఏదో ఒకటి జరిగేదాకా ఉద్యమం ఆగదు..విపక్ష నేత రాహుల్‌గాంధీ స్పష్టీకరణ**

సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయడం, లేదంటే ప్రధాని మోదీ ఆయనను తప్పించడం జరిగేదాకా ఉద్యమం ఆగదని ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ స్పష్టం చేశారు. సర్, జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ నాయకత్వం లోని ఇండియా కూటమి నవంబరు 1న ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో ఆందోళనకు పిలుపుని చ్చిన విషయం తెలిసిందే.



08

# 11వేల ఇంజెక్షన్‌కు.. 1.30 లక్షలా?

## ఇది వ్యాపారమా.. నిలువు దోపిడా?




ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగుల నిస్సహా యతను ఆసరాగా చేసుకుని, ప్రైవేటు ఆస్పత్రులు మందుల విక్ర యాలపై భారీగా దోచుకుంటుండడంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. డీలర్‌కు రూ.11వేలకు లభించే క్యాన్సర్ ఇంజెక్షన్‌ను రోగికి రూ.1.30 లక్షలకు విక్రయించడాన్ని తీవ్రంగా తప్పుబట్టింది. ఇంతటి దోపిడీని ఎలా సమర్థించుకుంటారని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం నిలదీసింది. మందుల ధరలను నియంత్రించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై, మంగళవారం మరో సారి వాదనలు విన్న సుప్రీంకోర్టు ధర్మాసనం.. తన తీర్పును రిజర్వ్ చేసింది. విచారణ సందర్భంగా ఒక క్యాన్సర్ రోగి ఉదంతాన్ని ప్రస్తావించింది.

- ఇంతటి దోపిడీని ఎలా సమర్థించుకుంటారు?
- రోగులు ప్రాణాలతో ముడిపడిన విషయంలో వ్యాపార ధోరణి పనికిరాదు
- ప్రైవేటు ఆస్పత్రులు, కేంద్ర ప్రభుత్వంపై సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 27**: ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగుల నిస్సహా యతను ఆసరాగా చేసుకుని, ప్రైవేటు ఆస్పత్రులు మందుల విక్ర యాలపై భారీగా దోచుకుంటుండడంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. డీలర్‌కు రూ.11వేలకు లభించే క్యాన్సర్ ఇంజెక్షన్‌ను రోగికి రూ.1.30 లక్షలకు విక్రయించడాన్ని తీవ్రంగా తప్పుబట్టింది. ఇంతటి దోపిడీని ఎలా సమర్థించుకుంటారని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం నిలదీసింది. మందుల ధరలను నియంత్రించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై, మంగళవారం మరో సారి వాదనలు విన్న సుప్రీంకోర్టు ధర్మాసనం.. తన తీర్పును రిజర్వ్ చేసింది. విచారణ సందర్భంగా ఒక క్యాన్సర్ రోగి ఉదంతాన్ని ప్రస్తా వించింది. "మందుల వ్యాపారం చేసే ఓ వ్యక్తి భార్య ప్రైవేటు ఆస్పత్రిలో క్యాన్సర్ చికిత్స కోసం చేరారు. కీమోథెరపీలో భాగంగా ఇచ్చే ఇంజెక్షన్ డీలర్ ధరపై తనకు రూ.11వేలకే లభిస్తుందని.. తాను బయటి నుంచి తెస్తానని ఆ వ్యాపారి చెప్పారు. అందుకు ఆస్పత్రి యాజమాన్యం ఒప్పు కోకపోగా.. అదే ఇంజెక్షన్‌కు ముక్కుపిండి రూ.1,30,000 వసూలు చేసింది. ఈ దోపిడీని మీరు ఎలా సమర్థిం చుకుంటారు? రోగులు ప్రాణాలతో ముడిపడిన విషయంలో ఇంటి వ్యాపార ధోరణి పనికి రాదు"అని వ్యాఖ్యానించింది. అయితే, మందుల ధరలను కేంద్ర ప్రభు త్వం ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, సవరిస్తోందని కేంద్రం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్యభాటి కోర్టుకు తెలిపారు. దీనిపై ధర్మాసనం తీవ్రంగా మండిపడింది. రూ.11వేల మందును రోగికి రూ.1.30 లక్షలకు విక్రయించడం ధరల నియం త్రణ ఎలా అవుతుంది? అని ప్రశ్నించింది. క్యాన్సర్ మందులపై ట్రేడ్ మార్జిన్‌ను 30 శాతానికి పరి మితం చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆదేశాలు జారీ చేసినప్పటికీ.. మార్కెట్లో 90 శాతం మందులు ఔషధ ధరల నియంత్రణలకు వెలుపలే (డీపీసీవో) ఉన్న విషయాన్ని గుర్తు చేసింది. ప్రభుత్వ వైద్య వ్యవస్థపై తీవ్ర ఒత్తిడి ఉన్నందున ప్రైవేటు ఆస్పత్రులు కీలక సేవలు అందిస్తున్నాయని.. సీనియర్ అడ్వొకేట్ ముకుల్ రోహత్గి ధర్మాసనానికి తెలిపారు. ఔషధాల ధరలను తగ్గిం చాలని ఒత్తిడి చేస్తే.. ఆస్పత్రుల నిర్వహణ కష్టమవుతుం దని, అవి కుప్పకూలే ప్రమాదం ఉంటుందన్నారు. అప్పుడు ఇతర సేవల ధరల ను పెంచాల్సి వస్తుందన్నారు. "రోగులు బయటి నుంచి తెచ్చే మం దుల నాణ్యతను ఆస్పత్రులు విశ్వసించలేవు. ఎందుకంటే మార్కెట్లో సగం నకిలీ ముందులే ఉన్నాయి"అని వివరించారు. ఈ వాదనను ధర్మా సనం తోసిపుచ్చింది. ఆస్పత్రులు ప్రతి సేవకూ చార్జీ వసూలు చేస్తున్న ప్పుడు.. మందులపై ఇంత అధిక ధరలు ఎందుకని ప్రశ్నించింది.




# కాంగ్రెస్ పాలనలో చస్తేనే బిల్లులా?

08

- రూ.600 కోట్ల బియ్యాన్ని పందికొక్కుల పాల్జేసిండ్రు
- ప్రజా ప్రభుత్వమంటూ సీఎం గొప్పలు
- అధ్వానంగా ఉత్తమ్‌రెడ్డి శాఖ పనితీరు
- రేషన్ డీలర్లను చర్చలకు పిలువాలి
- గజ్వేల్‌లో రేషన్ డీలర్ల రాష్ట్రస్థాయి సమావేశంలో హరీశ్‌రావు

'బిల్లుల కోసం నేను చనిపోవడానికీ సిద్ధం అని స్వయంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అం టుంటే, సమస్యల పరిషారం కోసం ప్రాణత్యా గానికి సిద్ధమని రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు రాజు అంటున్నారు.. కాంగ్రెస్ రాజ్యంలో చచ్చి పోతేనే బిల్లులు వస్తాయా? రేవంత్‌రెడ్డి తప్పుడు నిర్ణయాలతో సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ రూ.లక్ష కోట్ల అప్పుల్లో మునిగిపోయింది. 16 నెలలుగా గోదాములు, షాపుల్లో మూలుగుతున్న రూ.600 కోట్ల విలువైన దొడ్డు బియ్యాన్ని పురుగులు, పంది కొక్కుల పాల్జేసిండ్రు' అని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్‌రావు ప్రభుత్వంపై ఫైర్ అయ్యా రు. మంగళవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్-ప్రజ్ఞాపూర్‌లోని బింగి ఎల్లయ్య గార్డెన్స్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి రేషన్ డీలర్ల సమావేశానికి హరీ శ్‌రావు హాజరయ్యారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి తరలివచ్చిన రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ సమావేశంలో చర్చించారు.

# అభిషేక్ తుఫాన్



08

35 బంతుల్లోనే శతకంతో విజృంభణ
న్యూజిలాండ్‌పై భారత్ ఘన విజయం..
సిరీస్ కైవసం
199 ఛేదన.. 13.2 ఓవర్లలోనే ఖతం
అదరగొట్టిన వైభవ్

# అమర వీరుల స్ఫూర్తితో రక్తదాన శిబిరం

**యువతకు ఎస్ఐ సుభాష్ గౌడ్ పిలుపు**
**మనోహరాబాద్‌లో నేడు రక్తదాన శిబిరం నిర్వహణ**

**వాస్తవం : మనోహరాబాద్:**




అమరవీరుల స్ఫూర్తితో రక్తదానం చేసి ఆపదలో ఉన్నవారికి ప్రాణదాతలుగా నిలవాలని మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్ యువతకు పిలుపునిచ్చారు.మెదక్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావు,తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్‌ల సూచనల మేరకు మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీ బుధవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఎస్ఐ సుభాష్ గౌడ్ మంగళవారం తెలిపారు.మండల కేంద్రమైన మనోహరాబాద్‌లోని శుభం ఫంక్షన్ హాల్‌లో ఉదయం 9 గంటల నుంచి ఈ రక్తదాన కార్యక్రమం ప్రారంభం కానుంది.ఈ శిబిరంలో యువత,ప్రజలు,ప్రజాప్రతినిధులు,స్వచ్ఛంద సంస్థల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయాలని ఎస్ఐ కోరారు. రక్తదానం చేయడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాపాయంలో ఉన్న ఎంతో మందికి సహాయం అందించవచ్చని ఆయన పేర్కొన్నారు.ప్రమాదాలు,ఇతర అనారోగ్య సమస్యలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు రక్తం ఎంతో అవసరమని,రక్తం అందుబాటులో లేక ఇబ్బందులు ఎదురుకాకుండా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని సూచించారు.రక్తదానం అనేది మరొకరికి ప్రాణం పోసే గొప్ప సేవ అని,ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని ఎస్ఐ సుభాష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

# విద్యుదాఘాతంతో రైతు మృతి



**వాస్తవం : మనోహరాబాద్:**

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం రంగాయపల్లి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది.పొలం వద్ద బోరు వేయించేందుకు వెళ్లిన రైతు విద్యుత్ షాక్‌కు గురై ప్రాణాలు కోల్పోయాడు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..రంగాయపల్లి గ్రామానికి చెందిన రాజుబోయిన లక్ష్మణ్ (42) మంగళవారం తన పొలం వద్ద బోరు వేయించేందుకు ఏర్పాట్లు చేసుకున్నాడు.ఈ క్రమంలో బోరు పనులకు సంబంధించిన విద్యుత్ పరికరాలను ఉపయోగిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురయ్యాడు.దీంతో తీవ్రంగా గాయపడిన లక్ష్మణ్ అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం.రైతు మృతితో గ్రా మంలో విషాదఛాయలు అలముకున్నాయి.కుటుంబానికి అండగా నిలిచిన వ్యక్తి అకాల మరణంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీ రుగా విలపిస్తున్నారు.వ్యవసాయ పనులు నిర్వహించే సమయంలో విద్యుత్ పరికరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని స్థానికులు సూచిస్తున్నారు.

# రెండోసారి కొండపోచమ్మ ఆలయ చైర్మన్‌గా అనుగీత

**ఆలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తాం : చైర్మన్ అనుగీత**

**వాస్తవం : జగదేవపూర్**

జగదేవపూర్ మండలం తిగుల్ నర్సాపూర్‌లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ కొండపోచమ్మ ఆలయ చైర్మన్‌గా అనుగీత రెండోసారి నియమితులయ్యారు. మంగళవారం దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఆలయ నూతన పాలకమండలి నియామక ప్రక్రియ నిర్వహించగా, నూతన చైర్మన్‌తో పాటు డైరెక్టర్లు బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు శ్రీకాంతారావు ఆదేశాల మేరకు పాలకమండలి నియామక ప్రక్రియకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించినట్లు గజ్వేల్ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, తిగుల్ మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ ఈవో మైసయ్య గౌడ్, అర్చకులు రమేష్ నూతన చైర్మన్ అనుగీత తో పాటు పాలక మండలి సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం చైర్మన్ అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.రెండోసారి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అనుగీత మాట్లాడుతూ, తనపై నమ్మకంతో మరోసారి ఈ బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వ పెద్దలకు, స్థానిక ప్రజాప్రతినిధులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. దేవాదాయ శాఖ అధికారుల సమన్వయంతో, నూతన పాలకమండలి సభ్యుల సహకారంతో కొండపోచమ్మ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఆలయ పవిత్రతను కాపాడుతూ, దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రాధాన్యం ఇస్తానని స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు శ్రీకాంతారావు సూచనలు, ఆదేశాల మేరకు ఆలయ అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు. గజ్వేల్ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, తిగుల్ మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు సమక్షంలో డైరెక్టర్ల నియామక ప్రక్రియ నిర్వహించినట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన కోసం పాలకమండలి సభ్యులందరూ సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.అనుగీత రెండోసారి చైర్మన్‌గా నియమితులు కావడంపై ఆలయ అర్చకులు, స్థానిక నాయకులు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బునారి రాజు, యువజన కాంగ్రెస్ నాయకులు మనోజ్, చింటూ, సాయి, నితిన్ మరియు గ్రామ సర్పంచ్ సంధ్య శ్రీనివాస్, ఉపసర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కంచర్ల స్వామి, నూతన డైరెక్టర్లు వెంకట్ రామ్ రెడ్డి, గడ్డం రాజు, కోట ఆశయ్య, కృష్ణ, శాంతమ్మ, బలమని, ఆనంద్, ఆలయ సిబ్బంది కనకయ్య, ఐలయ్య, లక్ష్మణ్, ఆంజనేయులు, శ్రీను, చందు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



# 38వ డివిజన్‌లో ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీలు అందజేత

## కార్పొరేటర్ నెలకంటి రాము



**వాస్తవం : గోదావరిఖని**

రామగుండం నగరంలోని 38వ డివిజన్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 38వ డివిజన్ కార్పొరేటర్ నెలకంటి రాము పాల్గొని లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదల కు చేరాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు సొంతింటి కల సాకారమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రక్తదానం.. ప్రాణదానంతో సమానం

**పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో మెగా రక్తదాన శిబిరం**



**వాస్తవం : వేములవాడ**

దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. వేములవాడలో మంగళవారం జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తోకలిసి మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో సుమారు 400 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు.ఆపదలో ఉన్నవారికి రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు.అమరవీరుల త్యాగాలకు ఘన నివాళి.. రక్తదానంతో మానవత్వానికి ప్రతిరూపం..ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరుల స్మరణ వారోత్సవాల్లో రక్తదానం చేయడం జరుగుతుంది.రెడ్ క్రాస్ రక్తదానాన్ని సేకరించారు.ఈ కార్యక్రమంలో వేములవాడ డిఎస్పీ ఎ శ్రీనివాసులు, టౌన్ సిఐ వీర ప్రసాద్, రూరల్ సిఐ శ్రీనివాస్, ఎస్ ఐలు, పోలీస్ సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.

# జామా మసీదుకు సీసీ రోడ్డును ప్రారంభించిన సర్పంచ్ ఆంగోత్ రవికుమార్ నాయక్





**వాస్తవం : అంతర్గాం**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గాం జామ మసీదుకు సీసీ రోడ్డును గ్రామ సర్పంచ్ ఆంగోత్ రవికుమార్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రవికుమార్ నాయక్ మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాల నుండి ముస్లిం మైనార్టీ సోదరులు వారి మసీదుకు ప్రార్థన నిమిత్తం వెళ్లాలంటే సరైన రోడ్డు సౌకర్యం లేక వర్షాకాలం వచ్చిందంటే చాలా ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని ముస్లిం సోదరులు విన్నవించుకోవ డంతో స్పందించిన సీసీ రోడ్డు వేయించడం జరిగిందని సర్పంచ్ ఆంగోతు రవికుమార్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా సిసి రోడ్డు వేయడం వల్ల ముస్లిం సోదరులు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌కు, సర్పంచ్ రవికుమార్ నాయక్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## బాలలపై లైంగిక నేరాల నివారణకు

# ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలి

**సురక్షిత్ బచ్పన్ అభియాన్ -బాలలపై లైంగిక నేరాల నిరోధానికి, పోక్సో చట్టంపై అవగాహన**

**సిరిసిల్ల మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె.సృజన**

**వాస్తవం : సిరిసిల్ల**

బాలలపై లైంగిక నేరాల నివారణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని సిరిసిల్ల మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె సృజన సూచించారు. సిరిసిల్ల పట్టణంలోని కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాలతో, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు పి నీరజ సూచనలతో బాలల హక్కులపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా "సురక్షిత్ బచ్పన్ అభియాన్" పేరుతో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న పాఠశాల స్థాయి అవగాహన కార్యక్రమంలో పాల్గొని కె సృజన మాట్లాడారు. పోక్సో చట్టం ప్రకారం, పిల్లలపై లైంగిక వేధింపులు లేదా అనుచిత ప్రవర్తనకు సంబంధించిన సంఘటనలు జరిగినప్పుడు వాటిని నిర్భయంగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని, బాధిత పిల్లలకు తక్షణ రక్షణ, న్యాయ సహాయం అందించడంలో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. పిల్లలపై లైంగిక నేరాలు జరిగినప్పుడు వాటిని దాచిపెట్టకుండా, చట్టప్రకారం సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, బాధిత పిల్లల వ్యక్తిగత వివరాల గోప్యతను కాపాడుతూ వారికి మానసిక ధైర్యం, భరోసా కల్పించాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ మోతిలాల్, లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్, న్యాయవాదులు పెంట శ్రీనివాస్, ఆడెపు వేణు, కళ్యాణి, కుంట శ్రీనివాస్ విద్యార్థినులు పాల్గొన్నారు.



# పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన

**ముఖ్య అతిథులుగా జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి బాలభాస్కర్, జిల్లా పోలీసు అధికారి ప్రియాంక**

**వాస్తవం : మేడిపల్లి :**

పిల్లలకు పోక్సో చట్టంపై అవగాహన కల్పించేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రయత్నించాలని మేడ్చల్ మా ల్కాజిగిరి జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి బాలభాస్కర్ సూచించారు. మంగళవారం బోడుప్పల్ జిల్లా పరిషత్ పాఠశాలలో పోక్సో చట్టం--2012పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ జడ్జి బాలభాస్కర్, జిల్లా పోలీసు అధికారి ప్రియాంక, మేడిపల్లి పోలీస్ స్టేషన్ సీఐ డీ. జలేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు విద్యార్థులకు పోక్సో చట్టం--2012లోని ముఖ్య నిబంధనలు, కీలక విభాగాల గురించి వివరించారు. చిన్న పిల్లలను తాకడంలో మంచి--చెడులను ఎలా గుర్తించాలో, పిల్లల భద్రత కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలేమిటో విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. లైంగిక వేధింపులకు గురైతే భయపడకుండా వెంటనే పోలీసులకు, తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు సమాచారం అందించాలని అధికారులు సూచించారు. 18 ఏళ్ల లోపు బాలికలను వేధింపులకు గురిచేస్తే అది పోక్సో చట్టం పరిధిలోకి వస్తుందని తెలిపారు. మహిళలు, బాలికల భద్రతను కాపాడటంలో షీ టీమ్స్ పాత్ర కీలకమని అధికారులు పేర్కొన్నారు. వేధింపులను నివారించే చర్యలు, ఫిర్యాదు చేసే విధానం గురించి కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. పిల్లల రక్షణ, చట్టపరమైన హక్కులు, లైంగిక నేరాల నివారణపై సమాజంలో అవగాహన పెంచడమే ఈ కార్యక్రమ లక్ష్యమని పోలీసు అధికారులు తెలిపారు. పిల్లల భద్రత కోసం అందరూ విజిలెన్స్‌గా వ్యవహరించాలని ఏదైనా అనుమానాస్పద ఘటన జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఇంటి సామాగ్రి దగ్ధం



**వాస్తవం : వలిగొండ**

మండలంలోని నర్సాపురానికి చెందిన నార్కట్పల్లి అనిత ఇంట్లో విద్యుత్ షాక్‌తో ఇంటి సామాగ్రి కాలి బూడిదయిపోయింది. ఇంట్లోని వారి కూలీ పనుల నిమిత్తం బయటికి వెళ్లగా శాఖతో మంటలు చెలరేగి పొగలు కమ్ముకున్నాయి. సమాచారం తెలుసు కున్న యజమానురాలు ఇంటికి వచ్చేసరికి సామాగ్రీ కాలి బూడిద యిపోయింది. అందులో సామాగ్రీ సుమారుగా 50 వేల విలువ ఉంటుందని, 5 గ్రాముల బంగారం, 30 వేల నగదు ఉన్నాలు ఆమె తెలిపారు. బాధితురాలికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కేటాయించి ఆర్థికంగా ఆదుకోవాలని పలువురు గ్రామస్థులు కోరారు.

## కేసీఆర్‌తో

## పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి భేటీ

**సోదరుడి కుమారుడి నిశ్చితార్థానికి ఆహ్వానం**



**వాస్తవం : పటాన్ చెరు**

బీఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్‌ను పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం సాయంత్రం ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావుతో కలిసి ఆయన భేటీ అయ్యారు. ఈ నెల 30న హైదరాబాద్‌లో జరగనున్న తన సోదరుడు గూడెం మధుసూదన్‌రెడ్డి కుమారుడు సందీప్‌రెడ్డి నిశ్చితార్థ వేడుకకు హాజరుకావాలని కేసీఆర్‌ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా దసరా శుభాకాంక్షలు తెలిపారు.

# సంక్షిప్త సమాచారం

## మాతృవియోగానికి గురైన జర్నలిస్టును పరామర్శించిన ఎమ్మెల్యే



**వాస్తవం : బెజ్జంకి**

మాతృవియోగానికి గురి అయిన బెజ్జంకి మండలం గుండారం గ్రామానికి చెందిన జర్నలిస్టు పరకాల లింగంను మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం పరామర్శించారు. లింగం తల్లి పరకాల మల్లవ్వ ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మల్లవ్వ మృతిపై ఎమ్మెల్యే విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజే శారు. ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీని వాస్, బెజ్జంకి పీఏసీఎస్ చైర్మన్ ఒగ్గు దామోదర్, ఏఎంసీ మాజీ చైర్మన్ పులి కృష్ణ తదితరులు ఉన్నారు.

## గంజాయి సేవించి పోలీసులకు పట్టుబడిన యువకుడు

**వాస్తవం : బెజ్జంకి**



బెజ్జంకి పోలీస్ స్టేషన్ పరిధిలోని వడ్లూరు గ్రామ శివారు నుండి ఖాసీంపేట గ్రామానికి వెళ్లే మార్గంలో మంగళవారం పెట్రోలింగ్ నిర్వహించగా అన్నాడి కల్యాణ్ రెడ్డి (27) గంజాయి సేవించినట్లు బెజ్జంకి ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు. ఎస్ఐ తోట తిరుపతి కథ నం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తాము పెట్రో లింగ్ నిర్వాిస్తున్న సమయంలో కళ్యాణ్ రెడ్డిని అనుమానాస్పదంగా గుర్తించి విచారించగా, అతను గంజాయి సేవించినట్లు వెల్లడైంది. పలువురు సాక్షుల సమక్షంలో నిర్వహించిన పరీక్షలో టి హెచ్ సి (గంజాయి)కు సంబంధించిన ఫలితం పాజిటివ్‌గా వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై బెజ్జంకి పోలీస్ స్టేషన్‌లో ఎన్ డి పి ఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలి పారు. ఈ సందర్భంగా ఎస్ఐ తిరుపతి మాట్లాడుతూ యువతతో పాటు ప్రజలందరూ గంజాయి,ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు.

## నీటిని వృథా చేయకూడదు

**ప్రతి చుక్కను ఒడిసిపడదాం : సర్పంచ్ సాగరిక**



**వాస్తవం : జైపూర్**

నీటిని వృథా పోనీయకూడదని, వచ్చిన ప్రతి వర్షపు చుక్కను ఒడిసి పట్టి భూమిలోకి ఇంకించాలని కాన్పూర్ సర్పంచ్ సాగరిక వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. జైపూర్ మండలంలోని కాన్పూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన పైకప్పు వర్షపు నీటి సేకరణ ఇంకుడు గుంతలను మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో శ్రీపతి బాపూరావుతో కలిసి సర్పంచ్ సాగరిక వెంకటేశ్వర్లు ఇంకు డు గుంతలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. వర్షపు నీటిని ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి పంపితే భూగర్భ జలాలు పెరుగుతాయని, భవిష్యత్తులో నీటి కొరత రాకుండా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రేగులపల్లిలో ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆన్ వీల్స్

**అధికారులతో కలిసి గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే**
**గ్రామ సమస్యలపై ఆరా అభివృద్ధి పనులపై సమీక్ష**

**వాస్తవం : బెజ్జంకి**



ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే లక్ష్యంతో చేపట్టిన 'ఎమ్మెల్యే ఆన్ వీల్స్' కార్యక్రమంలో భాగంగా మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం బెజ్జంకి మండలం రేగులపల్లి గ్రామంలో పర్యటించారు. వివిధ శాఖల అధికారులతో కలిసి గ్రామంలోని అన్ని వార్డుల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి గ్రామాభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పం లక్ష్మి, గైని జ్యోతి, దుగ్యాని లావణ్య, గాండ్ల పద్మ, నరాల ఐలవ్వ, జంగిలి రజిత, నిషాని రాధవ్వ, ఉత్కం పద్మ, మాతంగి అనసూర్య, బోనగిరి భవాని, రేకొండ రేవతి, తాళ్ల మల్లీశ్వరి, బండారి రాధ తదితర లబ్ధిదారుల ఇళ్లను ఎమ్మెల్యే పరిశీలించారు. ఇళ్ల నిర్మాణాల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో గ్రామానికి మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల వివరాలు, నిర్మాణ పనుల పురోగతి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును సమీక్షించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై చేపట్టాల్సిన అభివృద్ధి పనులు ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకుని, వారి చింతలు తీర్చేందుకే 'ఎమ్మెల్యే ఆన్ వీల్స్' కార్యక్రమం ద్వారా ప్రజల చెంతకు వస్తున్నట్లు తెలిపారు. పేదలకు సొంత ఇల్లు కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్నామని చెప్పారు. రేగులపల్లి గ్రామానికి 26 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా ఇప్పటివరకు కేవలం ఎనిమిది ఇళ్ల నిర్మాణాలు మాత్రమే పూర్తయ్యాయని తెలిపారు. మంజూరైన ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేయకముందే అదనపు ఇళ్ల కోసం కోరడం సమంజసం కాదని పేర్కొన్నారు. లబ్ధిదారులందరూ తమ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకుని గృహప్రవేశాలు జరుపుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం అందిస్తున్న రూ.5 లక్షల ఆర్థిక సాయంతో పాటు అవసరమైన లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా అదనంగా రూ.2 లక్షల వరకు రుణ సదుపాయం కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ పర్యటనలో పలు సమస్యలు తమ దృష్టికి వచ్చాయని వాటిలో ట్రాన్స్‌కోకు సంబంధించిన సమస్యలు ఎక్కువగా ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత ఏఈని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జంగిలి లక్ష్మి-తిరుపతి, ఎంపీడీవో కె. ప్రవీణ్ కుమార్, బెజ్జంకి పీఏసీఎస్ చైర్మన్ ఒగ్గు దామోదర్, వైస్ చైర్మన్ పర్శ సంతోష్, ఏఎంసీ మాజీ చైర్మన్ పులి కృష్ణ, ఏపీఎం పర్శరాం, ఎంపీవో ఖలీం, మండల వ్యవసాయ అధికారి సంతోష్, ట్రాన్స్‌కో ఏఈ మహేష్, ఆర్‌డబ్ల్యుఎస్ఏఈ అనిత, ఆర్ఐ, జీపీవో ప్రశాంత్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కొట్టె రాజిరెడ్డి, నాయకులు తిరుపతి రెడ్డి, జీల లింగం, భైర సంతోష్, ప్రసాద్, భూమిరెడ్డి, జె. సంపత్, ఎర్రోజు రాజు తదితరులతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామశాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దివ్యాంగ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపేలా క్రీడా పోటీలు

**బాన్సువాడ భవిత కేంద్రం ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడోత్సవాలు**

**వాస్తవం : బాన్సువాడ**

దివ్యాంగ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు క్రీడలు ఎంతగానో దోహద పడతాయని మండల విద్యాధికారి నాగేశ్వరరావు పేర్కొన్నారు. బాన్సువాడ భవిత కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి దివ్యాంగ విద్యార్థుల క్రీడా పోటీలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎం ఈ ఓ నాగేశ్వరరావు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన దివ్యాంగ విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మండల విద్యాధికారి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు, తల్లిదండ్రులకు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు వసంత్ కుమార్, అనిల్, సాయి చరణ్, ఐఈఆర్పీ వెంకట పద్మ, ఎంఆర్సీ సిబ్బంది నాగార్జున, భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## రాంసాగర్ సర్పంచ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**వాస్తవం : బెజ్జంకి**

బెజ్జంకి మండలం రాంసాగర్ గ్రామ సర్పంచ్ ఇంగాల లక్ష్మి భర్త నాగమల్లేశం ఇటీవల గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. విషయం తెలుసుకున్న మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం పార్టీ నాయకులతో కలిసి లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా నాగమల్లేశం మృతిపై ఎమ్మెల్యే తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఈ కష్ట సమయంలో వారికి ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, బెజ్జంకి పీఏసీఎస్ చైర్మన్ ఒగ్గు దామోదర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాతంగి శిరీష అనిల్, మాజీ చైర్మన్ పులి కృష్ణ, పర్శ సంతోష్ పాల్గొన్నారు.

**జాతీయ మాల మహానాడు**

# 20 వసంతాల ఆవిర్భావ దినోత్సవం

**వాస్తవం : వలిగొండ:**

మండలకేంద్రంలోఅంబేద్కర్ చౌరస్తాలో జాతీయ మాల మహానాడు 20 వసంతాల ఆవిర్భావదినోత్సవసందర్భంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పెరుమండ్ల యాదగిరి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు తను మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం సాగుతున్న జాతీయ మాల మహానాడు ప్రస్థానం 20 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా నాయకులకు, కార్యకర్తలకు, మాలసోదరసోదరీమణులందరికీ హృదయపూర్వకశుభాకాంక్షలు.తెలియజేస్తూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో విద్య, ఐక్యత, సంఘటితపోరాటం ద్వారా సమాజంలోసమానత్వాన్ని సాధించడమే మన లక్ష్యంకావాలి. 20 వసంతాల ప్రస్థానంఎన్నో పోరాటాలకు స్ఫూర్తి!మన హక్కుల కోసం ఐక్యంగా అడుగులు వేద్దాం. మనఆత్మగౌరవాన్ని కాపాడు కుందాం. అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ముందుకు సాగుదాం రాబోయే అసెంబ్లీ ఎలక్షన్‌లో మాలల సత్తా ఏందో చూపియాలని తెలంగాణ మాలలకు జరుగుతున్న రోస్టర్ పాయింట్లో జరుగుతున్న అన్యాయం గురించి ప్రభుత్వానికి వివరంగా చెప్పి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో మాల మహా నాడు మండల అధ్యక్షులు కూచిమల నాగేష్ మాల ఉపాధ్యక్షులు బుంగ శేఖర్ మాల సీనియర్ నాయకులు భూతం మల్లేశం రిటైర్డ్ ఉద్యోగి మాల రాపోలు పవన్ కుమార్ నీలం నరేందర్ దాసిరెడ్డి గూడెం గ్రామ సర్పంచ్ రాపోలు గోపి మాల మండల నాయకులు కట్ట దానయ్య గూడపూరి రాజు కేతం ఇంద్ర రాజు పాల్గొన్నారు.






# పోలీస్ అమరవీరులను స్మరిస్తూ సైకిల్ ర్యాలీ

**వాస్తవం : హుస్నాబాద్ :**

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు అక్టోబర్ 21 నుండి 31 వరకు జరిగే కార్యక్రమాల్లో భాగంగా పోలీస్ అమరవీరులను స్మరిస్తూ ఏసిపి సీఐ,ఎస్ఐలు విద్యార్థులతో కలిసి సైకిల్ ర్యాలీ చేపట్టారు. మంగళవారం హుస్నాబాద్ ఏసీపీ కార్యాలయం నుండి గాంధీ చౌరస్తా, మల్లె చెట్టు చౌరస్తా మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏసీపీ సదానందం, సీఐ శ్రీధర్, హుస్నాబాద్ ఎస్ఐ లక్ష్మా రెడ్డి, అక్కన్నపేట ఎస్ఐ ప్రశాంత్, ప్రభుత్వ బాలుర పాఠశాల హెచ్ఎం,పీఈటి, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ సదానందం మాట్లాడుతూ, 1959లో చైనాకు సంబంధించిన పోలీసు సైన్యం మన దేశానికి సంబంధించిన సాయుధ బలగాలను అడ్డుకోవడానికి ప్రయత్నించిన క్రమంలో వారి ప్రాణత్యాగానికి,అమరత్వానికి చిహ్నంగా పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, విధి నిర్వహణలో వారు చేసిన సేవలను గుర్తు చేస్తూ, ఓపెన్ హౌస్, సైకిల్ ర్యాలీ, వ్యాస రచన తదితర పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.విద్యార్థుల్లో దేశభక్తి, సామాజిక బాధ్యత మరియు పోలీసుల సేవల పట్ల అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల అమరత్వాన్ని కీర్తిస్తూ సైకిల్ ర్యాలీ చేపట్టడం జరిగిందని చెప్పారు.





# ఎల్పి గనిని సందర్శించిన సీఎంపీడీఐ బృందం



**వాస్తవం : రామగిరి:**

సింగరేణి అడ్రియాల లాంగ్ వాల్ గనిని మంగళవారం సెంట్రల్ మైన్ ప్లానింగ్ అండ్ డిజైన్ ఇన్స్టిట్యూట్ (సీఎంపీడీఐ) జనరల్ మేనేజర్ శంభుశరణ్ నేతృత్వంలో పమేంద్ర కుమార్ సింగ్,పవన్ కుమార్,రాఘవేంద్ర ప్రతాప్ సింగ్,బృందం సందర్శించింది. ఈ సందర్భంగా అడ్రియాల లాంగ్ వాల్ గనిలోని నాలుగో ప్యానెల్‌లో ఏర్పాటు చేసిన, ఏర్పాటు చేస్తున్న సపోర్టింగ్ చాక్‌లను బృందం క్షుణ్ణంగా పరిశీలించింది. నాలుగో ప్యానెల్‌కు అనుమతుల మంజూరు ప్రక్రియలో భాగంగా ఈ తనిఖీ బృందం గనిని సందర్శించి,అక్కడి ఏర్పాట్లను పరిశీలించింది.గనిలో భద్రతా ప్రమాణాలు, సాంకేతిక ఏర్పాట్లు, సపోర్టింగ్ వ్యవస్థలను పరిశీలించడం ఈ తనిఖీలో భాగంగా నిర్వహించారు.వారితో పాటు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు,భూగర్భ గనుల విభాగం జనరల్ మేనేజర్ కె.యాదయ్య, ఎస్ఓటుజిఎం బండి సత్యనారాయణ, ఏరియా ఇంజనీర్ దూప్ సింగ్,ప్రాజెక్టు ఆఫీసర్ కె.జనార్ధన్,ప్రాజెక్టు ఇంజనీర్ బాలరాజు,మేనేజర్ పెంచలయ్య,వి.వో సమద్,జెంకో అధికారులు నరసింహం,బల్ల శ్రీధర్,రంజిత్,ఇతర అధికారులు ఉన్నారు.

# ఎల్లమ్మ ఆలయ ప్రతిష్ఠకు రూ.1,00,116 విరాళం

**గుండారపు కృష్ణారెడ్డి.లహరి దంపతుల భక్తి భావం**

**వాస్తవం : ఎల్లారెడ్డిపేట:**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో సుమారు రూ.3 కోట్ల వ్యయంతో రాతితో పునర్నిర్మించిన ఎల్లమ్మ ఆలయంలో వచ్చే నెలలో విగ్రహ ప్రతిష్ఠాపనతో పాటు సిద్ధోగం కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఎల్లమ్మ గడను సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి ఇంటికి తీసుకురాగా, ఆలయ ప్రతిష్ఠాపన, సిద్ధోగం కార్యక్రమాల నిర్వహణకు కృష్ణారెడ్డి--లహరి దంపతులు రూ. 1,00,116 విరాళంగా అందజేశారు.ఎల్లమ్మ తల్లి సేవలో భా గస్వాములైన కృష్ణారెడ్డి.లహరి దంపతులు తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో చింత కింది కిషన్ గౌడ్, నాగుల ప్రదీప్ గౌడ్, గంట అంజాగౌడ్, నల్లమందు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.






# నైనీ బొగ్గు రవాణా

# మార్గాల నిర్మాణానికి సహకరించండి

**అంగూల్ జిల్లా కలెక్టర్‌ను కోరిన సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి**

**40 నిర్వాసిత కుటుంబాల కోసం ఆర్ అండ్ ఆర్ కాలనీకి స్థలం కేటాయించాలని విజ్ఞప్తి**

**ఒడిశాలో సింగరేణి కార్యాలయం ఉద్యోగుల నివాస కాలనీ ఏర్పాటుకు స్థలం కావాలని ప్రతిపాదన**

**సింగరేణికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చిన జిల్లా కలెక్టర్**

**వాస్తవం : గోదావరిఖని**

ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాక్‌లో సింగరేణి కార్యకలాపాల విస్తరణకు అవసరమైన భూసేకరణ రహదారుల నిర్మాణం నిర్వాసితుల పునరావాసం తదితర అంశాల్లో సహకారం అందించాలని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి అంగూల్ జిల్లా కలెక్టర్ మహ్మద్ అబ్దాల్ అక్తార్‌ను కోరారు మంగళవారం జిల్లా కలెక్టర్‌తో జరిగిన ప్రత్యేక సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి నిర్మాణ పనులకు అవసరమైన స్థలాల కేటాయింపు అనుమతుల మంజూరులో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ సింగరేణికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.నైనీ బొగ్గు గని ప్రాజెక్టు కారణంగా నిర్వాసితులైన 40 కుటుంబాల పునరావాసం కోసం ఆర్ అండ్ ఆర్ (పునరావాసం పునఃస్థాపన) కాలనీ నిర్మాణానికి అనువైన స్థలాన్ని కేటాయించాలని సీఎండీ కోరారు అలాగే రిహాబిలిటేషన్ అండ్ పెరిఫెరి అడ్వైజరీ కమిటీ సమావేశాన్ని త్వరగా నిర్వహించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు కాలనీ నిర్మాణానికి భూసేకరణ పునరావాస ప్యాకేజీలకు సంబంధించిన అంశాలపై నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.నైనీ బొగ్గు గనికి అనుబంధంగా సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సంస్థ యోచిస్తున్నట్లు సీఎండీ వివరించారు ఈ ప్రాజెక్టు కోసం తుకుడా జరపడా గ్రామాల పరిధిలోని స్థలాన్ని అనుకూలంగా గుర్తించా మని అవసరమైన భూసేకరణ ప్రక్రియకు సహకరించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.నైనీ బ్లాక్‌లో ఉత్పత్తి అవుతున్న బొగ్గును సమీపం లోని జరపడా రైల్వే జంక్షన్‌కు తరలించేం దుకు చండీపడా--జరపడా గ్రామాల మధ్య బైపాస్ రహదారి నిర్మాణం చేపట్టాల్సి ఉందని సీఎండీ తెలిపారు. ఈ రహదారి నిర్మాణం కోసం సింగరేణి ఇప్పటికే రూ.35 కోట్లను డిపాజిట్ చేసిందని వెల్లడించారు. ఈ మార్గం కోల్ కారిడార్‌గా అభివృద్ధి చెందితే ఇతర బొగ్గు ఉత్పత్తి పరిశ్రమలకు కూడా ప్రయోజ నం కలుగుతుందని పేర్కొంటూ సంబంధిత శాఖల సమన్వయంతో నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు.స్థానిక గ్రామాల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా బొగ్గు రవాణా నిర్వహించేందుకు మాఖికా బైపాస్ రహదారి నిర్మాణానికి కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు ఈ రహదారికి అవసరమైన భూసేకరణ కోసం సింగరేణి నిధులు సమకూర్చేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు.ఒడిశాలో సింగరేణి కార్యకలాపాలు విస్తరిస్తున్న నేపథ్యంలో అక్కడ సంస్థ కార్యాలయాన్ని నిర్మించడంతో పాటు ఉద్యోగుల నివాస అవసరాల కోసం కాలనీ ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు సీఎండీ వివరించారు. ఇందుకోసం అనువైన స్థలాన్ని గుర్తించి కేటాయించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.దేశ విద్యుత్ అవసరాల తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్న సింగరేణి సంస్థకు అన్ని విధాలా సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ మహ్మద్ అబ్దాల్ అక్తార్ హామీ ఇచ్చినట్లు సంస్థ వెల్లడించింది..అంగూల్ జిల్లాలో జిందాల్ సంస్థ ఏర్పాటు చేసిన కోల్ గ్యాసిఫికేషన్ ప్లాంట్‌ను సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి డైరెక్టర్లు గౌతమ్ పోట్రు ఎల్ వి సూర్య నారాయణ ఈడీ (కోల్ మూవ్‌మెంట్) బి వెంకన్న, జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్) టి. శ్రీనివాస్ సందర్శించారు.ఈ ప్లాంట్‌లో దేశీయ బొగ్గు నుంచి గ్యాస్‌ను ఉత్పత్తి చేసి జిందాల్ స్టీల్ అవసరాలకు వినియోగిస్తున్న విధానాన్ని వారు పరిశీలిం చారు. సింగరేణిలో మూతపడిన భూగర్భ గనుల నుంచి లభించే బొగ్గును కోల్ గ్యాసి ఫికేషన్‌కు వినియోగించే అవకాశాలు, సాం కేతిక సాధ్యాసాధ్యాలు కేంద్ర ప్రభుత్వ రాయితీలపై నిపుణులతో చర్చించారు. జిందాల్ ప్లాంట్‌కు సింగరేణి నైనీ గని నుంచి కూడా కొంత బొగ్గు రవాణా అవుతుండటం గమనార్హం.ఈ సమావేశాలు పర్యటనల్లో నైనీ గని జనరల్ మేనేజర్ బైద్య తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.







# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**వాస్తవం : రాజేంద్రనగర్**

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి మౌలిక వసతులు కల్పించడమే మా ధ్యేయమని నియోజకవర్గ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ అన్నారు. మంగళవారం కోకాపేట్, నార్సింగి ప్రాంతాలలో అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. నార్సింగ్ సర్కిల్ పరిధిలోని డి ఎస్ ఆర్ అపార్ట్మెంట్స్ వద్ద నెలకొన్న సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకు న్నారు. అపార్ట్మెంట్ వాసుల కోరిక మేరకు సిగ్నలింగ్ వ్యవస్థ, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. రాక్వెల్ స్కూల్ సమీపంలో చిన్నారుల భద్రత కోసం తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. డివిజన్ పరిధిలో నాలా అభివృద్ధి పనులు శరవేగంగా జరిగే విధంగా అధికారులు చొరవ చూపాలని ఎమ్మెల్యే అన్నారు. బాక్స్ కల్వర్టు నిర్మించి నీటిని మూసిలో కలిపేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అమిత్ నారాయణ,డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి,ఈఈ రమేష్ పాల్గొన్నారు.

# ప్రధానమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు తగదు

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి**

**వాస్తవం: సిరిసిల్ల**

దేశ ప్రధాని నరేంద్ర మోడీపై కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యలకు నిరసనగా సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మంగళవారం బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించి దిష్టిబొమ్మ దహనం చేశారు. కాంగ్రెస్ పార్టీ వైఖరికి వ్యతిరేకంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి అధ్యక్షత వహించారు.ప్రధానిపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం సరికాదని రెడ్డబోయిన గోపి అన్నారు.ఈ సందర్భంగా రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ.... బీహార్‌లోని పాట్నాలో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని అన్నారు. దేశ ప్రధాన మంత్రి పట్ల రాజకీయ నాయకులు గౌరవప్రదమైన భాషను ఉపయోగించాలని, రాజకీయ విమర్శలు విధానాలు, పాలన, ప్రజా సమస్యలకే పరిమితం కావాలని పేర్కొన్నారు. ప్రధానమంత్రి కుటుంబ సభ్యులను ఉద్దేశించి వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం రాజకీయ సంస్కృతికి విరుద్ధమని వారు అన్నారు.



ప్రజాస్వామ్యంలో విమర్శలకు స్థానం ఉన్నప్పటికీ, వ్యక్తిగత దూషణలకు తావివ్వకూడదని స్పష్టం చేశారు.కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మట్టా వెంకటేశ్వర్ రెడ్డి, పార్లమెంట్ కో-కన్వీనర్ ఆడెపు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు పొన్నాల తిరుపతిరెడ్డి, సిరికొండ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లారపు సంతోష్ రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఉడుగుల యాదగిరి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కిరణ్ నాయక్, ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ, సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్, తదితరులు పార్టీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటి నిర్మాణ పనులు చేస్తుండగా విద్యుత్ షాక్

**ముగ్గురికి తీవ్రగాయాలు, ఒకరి పరిస్థితి విషమం**

**వాస్తవం : హుస్నాబాద్ :**

ఇంటి నిర్మాణ పనులు చేస్తుండగా 11 కెవి విద్యుత్ తీగ తగిలి నలుగురికి తీవ్ర గాయాలైన ఘటన హుస్నాబాద్ మండలంలో జరిగింది. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం మహమ్మదాపూర్ గ్రామంలో ఇంటి నిర్మాణ పనులు చేపడుతుండగా 11 కేవీ విద్యుత్ తీగ తగిలి నలుగురు కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఇద్దరు పురుషులు, ఇద్దరు మహిళలు ఉన్నారు. ఈ ప్రమాదంలో కల్లూరి రాధ (25), కత్తుల రజిత, చిర్ర రాజు (36), కుంచం సంతోష్ (34) గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే వారి పరిస్థితి విషమంగా మారడంతో నలుగురిని మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. వారిలో కల్లూరి రాధ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.ఆమె చెవుల నుంచి రక్తస్రావం జరిగినట్లు తెలిసింది. ఈ ఘటనతో మహమ్మదాపూర్ గ్రామంలో ఆందోళన నెలకొంది.



# సిబ్బంది సమిష్టి కృషితోనే ఆర్టీసీ అభివృద్ధి

**ఆదర్శ ఉద్యోగుల సన్మానంలో మేడిపల్లి సీఐ జలంధర్‌రెడ్డి**



**వాస్తవం : మేడిపల్లి :** మేడ్చల్ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ చెంగిచెర్ల ఆర్టీసీ డిపో సిబ్బంది అంకితభావంతో పనిచేసినప్పుడే సంస్థ అభివృద్ధి సాధ్యమవుతుందని మేడిపల్లి సీఐ డి.జలంధర్‌రెడ్డి అన్నారు.మంగళవారం బోడుప్పల్ సర్కిల్ లోని చెంగిచెర్ల టీజీఎస్ ఆర్టీసీ డిపోలో సంస్థ అభివృద్ధికి కృషి చేసి ఆదర్శంగా నిలిచిన సిబ్బందికి సన్మానం చేశారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఏ సంస్థ అయినా అభివృద్ధి చెందాలంటే అంకితభావంతో పనిచేసే సిబ్బంది అవసరమని తెలిపారు. ప్రమాదరహితమైన రవాణా సౌకర్యం ద్వారానే ప్రజల్లో ఆర్టీసీపై నమ్మకం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు.ఆర్టీసీ మనుగడకు ముఖ్యమైన ఇంధన పొదుపు విషయంలో ఉద్యోగులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి ఉద్యోగి తన బాధ్యతలను నిజాయితీగా నిర్వర్తిస్తే సంస్థ మరింతబలోపేతం అవుతుందని అన్నారు. అనంతరం ఆదర్శ ఉద్యోగులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి సీఐ ఉదయ్‌భాస్కర్, డిపో మేనేజర్ స్వాతి, డిపో సిబ్బంది పాల్గొన్నారు.

# భూకంపం సంభవించలేదని స్పష్టం చేసిన అధికారులు



**వాస్తవం : రాజేంద్రనగర్**

రాజేంద్రనగర్, అత్తాపూర్, లంగర్ హౌస్, ఎర్రబోడ ప్రాంతాలలో భూమి కనిపించినట్లు వచ్చిన వార్తలు అవాస్తవమని అధికారులు ప్రకటించారు. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ(ఎన్ సీ ఎస్), నేషనల్ జియో ఫిజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (ఎన్ జి ఆర్ ఐ) శాస్త్రవేత్తలు, అధికారులు ఎలాంటి భూకంప తీవ్రత నమోదు కాలేదని స్పష్టం చేశారు. భూమి పొరలలో పెరిగే నీటి ఒత్తిడి, స్వల్ప మార్పుల వల్ల అంతర్గతంగా చోటుచేసుకునే పరిణామాలతో ఇలాంటి భారీ శబ్దాలు వస్తాయని అధికారులు భావిస్తున్నారు. అయితే ప్రస్తుతం పోలీసుల నుండి ఇతర కారణాలు, సరియైన వివరాలు రావాల్సి ఉంది.

# గిరిజన బాలికల పాఠశాలలో మోటివేషన్ తరగతులు



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ పట్టణం లోని తెలంగాణ గిరిజన గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులకు మంగళవారం ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ నేషనల్ కో ఆర్డినేటర్ కుతాడి తిరుపతి ఉచిత మోటివేషనల్ తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కుతాడి తిరుపతి మాట్లాడుతూ... విద్యార్థుల ఆలోచనలను సక్రమంగా వినియోగించుకుంటూ చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు చదివిన విషయాలను మరిచిపోకుండా గుర్తుంచుకోవడానికి కావలసిన టెక్నిక్ లను వివరించారు.కొత్త విషయాలు నేర్చుకోవాలన్నారు ఆరోగ్యం బాగా చూసుకోవాలన్నారు పెద్దలను గౌరవించడం నేర్చుకోవాలన్నారు. బంధువులు, పెద్దలు మెచ్చుకునేలా తయారు అవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రతిభ, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190


# డి ఐ ఈ ఓకు
# షోకాజ్ నోటీసు జారీ చేసిన ఇంటర్మీడియట్ బోర్డ్

**రంగారెడ్డి జిల్లాలోనే ఎక్కువ ఫేక్ ఎన్ఓసి అనుమానాస్పద కేసులు**

**ఫేక్ ఎన్ఓసిలపై ఆగస్టు 25న వాస్తవంలో కథనం**

**వాస్తవం : రాజేంద్రనగర్**

తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ రంగారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి(డిఐఈఓ)కి షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఫైర్ ఎన్ఓసిల జారీ, ఫిర్యాదులు వచ్చినా నిర్లక్ష్యం వహించడంపై బోర్డ్ సీరియస్ అయ్యింది. సివిల్ సర్వీసెస్ రూల్స్ ప్రకారం క్రమశిక్షణా చర్యలు ఎందుకు తీసుకోకూడదని అధికారులు నోటీసులో ప్రస్తావించినట్లు సమాచారం. రంగారెడ్డి జిల్లాలోనే ఎన్ఓసిలపై ఎక్కువ అనుమానాస్పద కేసులు నమోదైనట్లు అధికారుల వెల్లడి. సంబంధిత అధికారిని ఏడు రోజులలో వివరణ కోరిన ఉన్నతాధికారులు. మరో నోటీసు లేకుండా తదుపరి చర్యలు ఉంటాయని బోర్డు హెచ్చరించింది. నీతులు చెప్పాల్సిన కాలేజీలు నీతి తప్పుతున్నాయా? అనే శీర్షిక ఆగస్టు 25న వాస్తవం దినపత్రికలో ప్రచురితమైన విషయం విదితమే.


వాస్తవం
2026-08-25
https://www.vasthavam.com/
నీతులు చెప్పాల్సిన కాలేజీలు
నీతి తప్పుతున్నాయా ?

# నూతన ఎస్ఐను కలిసిన మానవ హక్కుల కమిటీ నాయకులు



**వాస్తవం : చెన్నారావుపేట**

చెన్నారావుపేట పోలీస్ స్టేషన నూతన ఎస్ఐ పొన్నాల గోవర్ధన్‌ని నేషనల్ హ్యూమన్ రైట్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్, సమాచారహక్కుల సాధన కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు దాసరి రాము మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చెన్నారావుపేట మండలంలో శాంతి భద్రత పరిరక్షణ కొరకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలన్నారు.



# ఎల్ నినో ప్రభావాన్ని అధిగమిద్దాం

**రైతులు వరి సాగు చేయవద్దు**

**ప్రత్యామ్నాయ పంటలు వేయాలి**

**నీటి వృథాను అందరు అరికట్టాలి**

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

సూపర్ ఎల్ నినో ప్రభావాన్ని సమిష్టిగా అధిగమిద్దామని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. సూపర్ ఎల్ నినో ప్రభావం, ప్రత్యామ్నాయ ప్రణాళిక తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షపాతం, రానున్న మూడు నెలల్లో వర్షపాతం, నీటి పారుదల, వివిధ పంటల సాగు తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.... ఈ ఏడాది జిల్లాలో వర్షాలు తక్కువగా కురిసాయని, రానున్న మూడు నెలల్లో వర్షాలు పడే అవకాశం లేదని వాతావరణ శాఖ నివేదిక తెలిపిందని వెల్లడించారు. ఎగువ మానేరు, మధ్య మానేరు, అన్నపూర్ణ, మల్కపేట రిజర్వాయర్లలో నీటిమట్టాలు ప్రస్తుతం ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రజలకు తాగునీరు, మూగజీవాలకు మాత్రమే వినియోగించడానికి ఉన్నాయని తెలి



పారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మిగతా జిల్లాలతో పోలిస్తే రాజన్న సిరిసిల్ల జిల్లాలో భూగర్భ జలాలు తక్కువగా ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారుల సూచనలు మేరకు రైతులు ఈ యాసంగి సీజన్లో వరి వేయవద్దని సూచించారు. అధికారుల సూచన మేరకు పప్పు ధాన్యాలు, ఆయిల్ పామ్, కూరగాయలు, మొక్కజొన్న, నువ్వులు, పొద్దుతిరుగుడు తదితర పంటలు సాగు చేయాలని సూచించారు. ఈ మేరకు ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని ఆదే శించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జయ శ్రీ, మిషన్ భగీరథ ఎస్ ఈ రాములు, డీఆర్ డీఓ లక్ష్మీనా రాయణ, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, ఎన్ పీడీసీఎల్ ఎస్ఈ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ నినోపై జాగ్రత్తలు పాటించండి

**జల్లి సర్పంచ్ యాట సుధాకర్**



**వాస్తవం : చెన్నారావుపేట**

మంగళవారం జల్లి గ్రామం హైస్కూల్లో ఎల్‌నినో పై జాగ్రత్తలు తీసుకోవాలని సర్పంచ్ యాట సుధాకర్ అన్నారు. చెట్లను నరికి వేయడం మూలంగా వర్షాలు రాక రైతులు నా నా ఇబ్బందులు పడుతున్నారని చెరువుకుంటల్లో చుక్క నీరు లేక జీవరాశి అల్లాడుతుందని. రానున్న కరువును ప్రజలు అప్రమత్తమై ఎదుర్కోవాలని సూచించారు. అలాగే ఇండ్లలో పట్టపగలు బల్బులు ట్యూబ్ లైట్లు ఫ్యాన్లు వేసి ఉండకుండా పొదుపుగా వాడాలని అన్నారు. రైతన్నలు ఆరుతడి పంటలను మాత్రమే వేసి కరువు కోరల్లో చిక్కకుండా బయటపడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కొర్ర మోహన్ హై స్కూల్ హెచ్ఎం, వెంకటేశ్వర్లు ప్రైమరీ స్కూల్ హెచ్ఎం, , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ,పడిదం రాజేందర్, తాళ్ల సునీల్ , యోచన, నెల్లుట్ల సుమన్, గాదెపాక బాబు, బరిగెల రవీందర్ ,కందగట్ల రామకృష్ణ తాళ్లపల్లి అశోక్ ,వాంకుడోత్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.




# మహిళలు స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపాలి

**మిరపలో విలువ జోడింపుపై శిక్షణ**

**సర్పంచ్ ప్రతిమ,కేవీకే హెడ్ వెంకట రమేష్**

**వాస్తవం : రామగిరి:**

మహిళలు స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపాలని రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు,రామగిరి జిల్లా కృషి విజ్ఞాన కేంద్రం కో ఆర్డినేటర్ కోట వెంకట రమేష్,ఐకెపి డీపీఎం కానిగంటి.రవికుమార్ అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ పరిధిలోని రామగిరి ఖిల్లా శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం,కృషి విజ్ఞాన కేంద్రం, నిష్టం,తమిళనాడు వారి సంయుక్తంగా మహిళల స్వయం ఉపాధి సంఘాలకు మిరపలో విలువ జోడింపు అనే అంశం మీద వృత్తిపరమైన శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. రామగిరి ఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు విచ్చేసి మహిళలకు స్వయం ఉపాధి అవకా శాలు, గవర్న మెంట్ మహిళల అభివృద్ధికి అందిస్తున్న వివిధ స్కీమ్స్ గురించి తెలుపుతూ మహిళలు అభివృద్ధి చెందాలంటే స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపాలని, వ్యవసా య,ఉద్యాన రంగాలలో మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు చాలా మెండు గా ఉన్నా యని కావున మహిళ రైతులు ఈ అవకాశం ను వినియోగించుకోవాలని తెలిపారు. డిపిఎం రవికుమార్ విచ్చేసి విలువ జోడింపు శిక్షణ కార్యక్రమాలు మహిళలకు చాలా రకాలుగా ఉపయోగపడతాయని ప్రస్తుతం నిర్వహిస్తున్న మిరపలో విలువ జోడింపు శిక్షణ కార్యక్రమం మహిళలకు స్వయం ఉపాధి కల్పించే ఉపా ధిగా మహిళలకు తోడ్పడుతుందని కావున మహిళలు ఈ శిక్షణా కార్యక్రమం పూర్తిగా వినియోగించుకోవాలని తెలిపారు. కృషి వి జ్ఞాన కేంద్రం,సీనియర్ శాస్త్రవేత్త డా.వెంకట రమేష్ మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రం మహిళల అభివృద్ధి కోసం వివిధ కార్యక్ర మాలను గ్రామాలలోని మహిళలకు నిర్వహిస్తున్నామని




అదేవిధంగా వారి ఆసక్తికి అనుగుణంగా వివిధ వృత్తిపరమైన శిక్షణ కా ర్యక్రమాలను చేపడుతూ వారికి స్వయం ఉపా ధి కల్పించే విధంగా ఇతర సంస్థలతో అను సంధానం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో భాగంగా మిరపలో విలువ జోడింపుకి కావలసిన యంత్రాలు వాటి పనితీరు అవి ఏ విధంగా పనిచేస్తాయో తెలుపుతూ వాటిని ఉపయోగించి మిరపలో వివిధ పదార్థాలు అనగా చిల్లి పౌడర్,చిల్లి ఫ్లేక్స్ తయారీ విధానం గురించి,బంతిపూల నుండి కలర్ ఎక్స్ట్రాక్షన్ గురించి దానివల్ల కలిగే లాభాల గురించి మహిళా రైతులకి శాస్త్రవేత్తలు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెవికె సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వెంకట రమేష్,డాక్టర్ శ్రీనివాస్,డిపిఎం రవికుమార్,డాక్టర్ బి నవ్య, డాక్టర్ భీమిశెట్టి భాస్కర్ రావు, ఏపిఎం పద్మ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో చస్తేనే బిల్లులా?

**రూ.600 కోట్ల బియ్యాన్ని పందికొక్కుల పాల్జేసింద్రు**

**ప్రజా ప్రభుత్వమంటూ సీఎం గొప్పలు**

**అధ్వానంగా ఉత్తమ్‌రెడ్డి శాఖ పనితీరు**

**రేషన్ డీలర్లను చర్చలకు పిలువాలి**

**గజ్వేల్‌లో రేషన్ డీలర్ల రాష్ట్రస్థాయి సమావేశంలో హరీశ్‌రావు**

**సిద్దిపేట, అక్టోబర్ 27 :**

'బిల్లుల కోసం నేను చనిపోవడానికీ సిద్ధం అని స్వయంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అంటుంటే, సమస్యల పరిషారం కోసం ప్రాణత్యాగానికి సిద్ధమని రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు రాజు అంటున్నారు.. కాంగ్రెస్ రాజ్యంలో చచ్చిపోతేనే బిల్లులు వస్తాయా? రేవంత్‌రెడ్డి తప్పుడు నిర్ణయాలతో సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ రూ.లక్ష కోట్ల అప్పుల్లో మునిగిపోయింది. 16 నెలలుగా గోదాములు, షాపుల్లో మూలుగుతున్న రూ.600 కోట్ల విలువైన దొడ్డు బియ్యాన్ని పురుగులు, పందికొక్కుల పాల్జేసింద్రు' అని బీఆర్‌ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్‌రావు ప్రభుత్వంపై ఫైర్ అయ్యా రు. మంగళవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్–ప్రజ్ఞాపూర్‌లోని బింగి ఎల్లయ్య గార్డెన్స్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి రేషన్ డీలర్ల సమావేశానికి హరీశ్‌రావు హాజరయ్యారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి తరలివచ్చిన రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ సమావేశంలో చర్చించారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. రూ.100 కోట్లతో సీఎం కొత్త క్యాంప్ ఆఫీస్ కట్టుకోవడానికి, రూ.18 కోట్లతో ప్రహరీ కట్టడానికి, అందాల పోటీలకు, ఫుట్‌బాల్ షోలకు డబ్బులుంటాయి.. కానీ, 17,200 మంది రేషన్ డీలర్లకు నెలకు రూ.10 కోట్ల గౌరవ వేతనం ఇవ్వడానికి పైసలు లేవా? అని సూటిగా ప్రశ్నించారు. ఎన్నికల ముందు రూ.5 వేల గౌరవ వేతనం, రూ.300 కమీషన్, మినీ సూపర్ మారెట్లు ఇస్తామని మ్యానిఫెస్టోలో పెట్టి ఓట్లు వేయించుకుని.. మూడేండ్లు అవుతున్నా కనీసం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. తక్షణమే డీలర్ల సంఘాన్ని చర్చలకు పిలిచి హామీలు నెరవేర్చకపోతే అసెంబ్లీ, కౌన్సిల్ వేదికగా ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. తమ సమస్యలు పరిషారం కాకపోతే ఆమరణ దీక్ష చేస్తామని, అవసరమైతే ప్రాణత్యాగానికైనా సిద్ధమని డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయికోటి రాజు అనడం తనను కదిలించిందని అన్నారు.నిన్ననే జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి కూడా ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. 'మంత్రుల నియోజకవర్గాలకే నిధులు పోతున్నాయి. జడ్చర్లలో రోడ్లు పగుళ్లు పడ్డా దా దాపు రూ.40 కోట్ల బిల్లులు కూడా రావడం లేదు. ఒక కాంట్రాక్టర్ చనిపోతే రూ.5 కోట్ల బిల్లు పడింది. నేను చనిపోతేనే మా నియోజకవర్గ బిల్లులు వస్తాయంటే.. ప్రాణత్యాగానికి సిద్ధం' అని ఆయన ఆవేదన వ్యక్తంచేశారని హరీశ్‌రావు గుర్తుచేశారు. అసలు రాష్ట్రంలో పరిస్థితి ఎంత దారుణంగా మారిందంటే.. చనిపోతేనే పనులు అవుతాయా? చచ్చిపోతేనే బిల్లులు వస్తాయా? అధికార పార్టీ ఎమ్మెల్యేనే చచ్చిపోవడానికి సిద్ధమనే దుస్థితి వచ్చిందని అన్నారు.ప్రజలను ఎప్పుడైనా కలిసేదే ప్రజా ప్రభుత్వం కదా! మరి 17,200 మంది రేషన్ డీలర్లు ఎన్నుకున్న రాష్ట్ర అధ్యక్షుడికే మూడేండ్లలో అపాయింట్‌మెంట్ దొరక్కపోతే ఇదెకడి ప్రజాపాలన? అని హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. గోదాములు, ఎంఎల్‌ఎస్ పాయింట్లలో లక్ష టన్నులు, రేషన్ షాపుల్లో 40 నుంచి 50 వేల టన్నుల దొడ్డు బియ్యం మూలుగుతున్నదని దుయ్యబట్టారు. ఆ బియ్యాన్ని అమ్మితే వచ్చే రూ. 600 కోట్లతోనే డీలర్ల కమీషన్ పెంపు, గౌరవ వేతనం ఇచ్చేయవచ్చు కదా? అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సం ఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయికోటి రాజు, ప్రధాన కార్యదర్శులు శ్రీ కాంత్, ధరావత్ మోహన్ నాయక్, అజీజ్, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## జ్ఞానేశ్ తప్పుకోవాలి..

# లేదంటే తప్పించాలి

**ఏదో ఒకటి జరిగేదాకా ఉద్యమం ఆగదు..విపక్ష నేత రాహుల్‌గాంధీ స్పష్టీకరణ**

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయడం, లేదంటే ప్రధాని మోదీ ఆయనను తప్పించడం జరిగేదాకా ఉద్యమం ఆగదని ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ స్పష్టం చేశారు. సర్, జ్ఞానేశ్‌కుమార్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ నాయకత్వంలోని ఇండియా కూటమి నవంబరు 1న ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో ఆందోళనకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. స్వరాజ్ ఇండియా సంస్థ వ్యవస్థాపకుడు యోగేంద్ర యాదవ్, సీపీఐ(ఎం.ఎల్) నాయకుడు దీపాంకర్ భట్టాచార్యతో కలిసి ఢిల్లీలోని త్రిలోక్‌పురిలో జరిగిన 'జన్ సున్వాయి' కార్యక్రమంలో రాహుల్ పాల్గొన్నారు. 'సర్' బాధితుల వినతులను స్వీకరించారు. త్రిలోక్‌పురిలోని నాలుగు పోలింగ్ కేంద్రాల పరిధిలో 416 మంది ఓట్లను 'సర్' పేరిట ఓటరు జాబితానుంచి అక్రమంగా తొలగించారని ఈ సందర్భంగా రాహుల్ ఆరోపించారు. "అక్రమంగా ఓట్లను తొలగించడంపై మా ప్రశ్నలకు జ్ఞానేశ్‌కుమార్ సమాధానం ఇవ్వడం లేదు. కానీ, మేం ఆయనను వదిలిపెట్టం. సీఈసీ తీరుతో దేశంలో కో ట్లాదిమంది తమ ఓటు హక్కు కోల్పో యారు. ఓటు హక్కు సహా సకల హక్కు ల్నీ పేదలు కోల్పోతున్నారు. ఎంపిక చేసిన సంపన్నులతో కూడిన కొత్త భారతదేశ నిర్మాణం కోసం ప్రయత్నం జరుగుతోంది. అక్కడ పేదలకు ఎలాంటి హక్కులూ ఉండవు. సంపన్నులకే అక్కడ అన్నీ పరిమితం" అని రాహుల్ ఆరోపించారు. కాగా, ప్రజా ఉద్యమాన్ని అణచబోయి ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తమ ప్రతిష్ఠను తానే దిగజార్చుకుంటున్నారని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మండిపడ్డారు.సీఈసీ అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నా, ఎందుకు జ్ఞానేశ్‌ను వెనుకేసుకుని వస్తున్నారని 'ఎక్స్' వేదికగా ఖర్గే ప్రశ్నించారు. మరోవైపు, నవంబరు 1ఆందోళనకు సన్నాహంగా ఈ నెల 30న జ్ఞానేశ్‌కు వ్యతిరేకంగా తలపెట్టిన 'ప్రజా అభిశంసన' కార్యక్రమానికి పోలీసులు అనుమతి నిరాకరించారని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పేర్కొన్నారు. అశోక్ హోటల్‌లో ముందు అనుమతి ఇచ్చి ఆ తర్వాత రద్దు చేశారని చెప్పారు. ఇండియా కూటమి ఆందోళన కోసం ఈ నెల 25నుంచి నవంబరు 3 వరకు బుక్ చేసిన రామ్‌లీలా మైదానంలో ఈ కార్యక్రమం యథాతథంగా జరుగుతుందని ప్రకటించారు. అయితే, రామ్‌లీలా మైదానంలో కూడా పోలీసులు అడ్డంకులు సృష్టిస్తున్నారని, అక్కడ వేదిక నిర్మాణం కోసం వెళ్లిన తమ కార్యకర్తలను అడ్డుకున్నారని వేణుగోపాల్ ఆరోపించారు. ఒకవేళ రామ్‌లీలాలో కార్యక్రమం జరగనీయకపోతే, ధర్నా వేదికను అమిత్‌షా, మోదీ, జ్ఞానేశ్ ఇళ్ల ముందుకు మార్చుతామని హెచ్చరించారు.



**ర్యాలీకి షరతులతో అనుమతి: పోలీసులు**

రామ్‌లీలా మైదానంలో నవంబరు 1న ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కాంగ్రెస్ పార్టీ ర్యాలీ నిర్వహించుకోవడానికి ఎలాంటి అభ్యంతరం లేదని ఢిల్లీ పోలీసులు స్పష్టం చేశారు. అయితే, ఈ అనుమతి షరతులకు లోబడి ఉంటుందన్నారు. భూ యాజమాన్య సంస్థ నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరి అని వెల్లడించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రాత్రిపూట మైదానంలో బస చేయకూడదని, అనుమతి ఇచ్చిన ప్రాంతంలో తప్ప మరెక్కడా పాదయాత్ర చేపట్ట కూడదని అన్నారు.

# అభిషేక్ తుఫాన్

**35 బంతుల్లోనే శతకంతో విజృంభణ**

**న్యూజిలాండ్‌పై భారత్ ఘన విజయం.. సిరీస్ కైవసం**

**199 ఛేదన.. 13.2 ఓవర్లలోనే ఖతం**

**అదరగొట్టిన వైభవ్**



**వెల్లింగ్టన్:** న్యూజిలాండ్‌తో జరుగుతున్న ఐదు టీ20ల సిరీస్‌లో భారత్ హ్యాట్రిక్ కొట్టింది. ఓపెనర్ అభిషేక్ శర్మ (38 బంతుల్లో 9 ఫోర్లు, 11 సిక్సర్లతో 113) మెరుపు ఆటతీరుతో పలు రికార్డులు బద్దలైన వేళ.. మంగళవారం జరిగిన మూడో టీ20లో భారత్ 6 వికెట్లతో ఘనవిజయం సాధించింది. దీంతో మరో రెండు మ్యాచ్‌లుండగానే 3–0తో సిరీస్‌ను కూడా భారత్ దక్కించుకుంది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన కివీస్ 20 ఓవర్లలో 3 వికెట్లకు 198 పరుగులు చేసింది. డారిల్ మిచెల్ (89 నాటౌట్), ఫిన్ అలెన్ (40), బెవాన్ జాకబ్స్ (39 నాటౌట్) రాణించారు. అర్ష్‌దీప్, అక్షర్, నితీశ్ ఒక్కో వికెట్ తీశారు. ఛేదనలో భారత్ 13.2 ఓవర్లలోనే 199/4 స్కోరు చేసిగెలిచింది. మరో ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ (19 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సర్లతో 45) మెరుపు ఆటతో ఆకట్టుకున్నాడు. జేమి సన్‌కు రెండు వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా అభిషేక్ శర్మ నిలిచాడు.టాస్ ఓడి బ్యాటింగ్ చేపట్టిన కివీస్ తొలి పది ఓవర్లలో 100/2 పరుగులతో పటిష్టం గానే కనిపించింది. ఓపెనర్ ఫిన్ అలెన్, డారిల్ మిచెల్ రెండో వికెట్‌కు 86 పరుగులు జోడించారు. కానీ ఆ తర్వా త భారత బౌలర్లు పుంజుకుని పరుగులను కట్టడి చేశారు. కివీస్ వికెట్లు కాపాడుకున్నా 200 మార్క్‌ను చేరు కోలేక పోయింది. మిచెల్, జాకబ్ చివరి వరకు నిలిచారు. అయి తే వారి ఆటలో వేగం కరువైంది. ఈ జోడీ నాలుగో వికెట్‌కు 75 పరుగులు జత చేసింది. ఛేదనలో భారత ఓపెనర్లు అభిషేక్, వైభవ్ కివీస్ బౌలర్లకు చుక్కలు చూపిం చారు. తొలి ఓవర్‌లోనే వైభవ్ 4,6 అభిషేక్ 6తో ఏకంగా 26 రన్స్ సమకూరాయి. ఇక ఆ తర్వాత అభిషేక్ బాదుడు మొదలైంది. రెండో ఓవర్‌లో 6,6,4.. మూడో ఓవర్‌లో 4,6,4తో పరుగుల వరద పారించాడు. ఇక జేమిసన్ ఓవర్‌లో 6,6,4తో 15 బంతుల్లోనే ఫిఫ్టీని కూడా పూర్తి చేశాడు. ఈ దూకుడుకు 5 ఓవర్లలోనే జట్టు 100 రన్స్‌తో సగం ఛేదనను పూర్తి చేసింది. అటు డఫీ ఓవర్‌లో వైభవ్ 4,4,4,6 కొట్టడంతో భారత్ పవర్‌ప్లేను 118 రన్స్‌తో పూర్తి చేసింది. ఎనిమిదో ఓవర్‌లో వైభవ్‌ను ఫిషర్ అవుట్ చేయడంతో తొలి వికెట్‌కు 42 బంతుల్లోనే 133 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. పదో ఓవర్‌లో ఫోర్‌తో 35 బంతుల్లో శతకం పూర్తి చేసిన అభిషేక్ తన ట్రేడ్‌మార్క్ ధ్యానముద్రతో సంబరాలు చేసుకున్నాడు. ఆ వెంటనే జేమిసన్ బౌలింగ్‌లో మరో 6,4 బాది ఫిలిప్స్ క్యాచ్‌తో వెనుదిరిగాడు. అప్పటికి పది ఓవర్లలో గెలుపు నకు మరో 21 రన్స్ మాత్రమే కావాల్సి ఉండగా, భారత్‌కు ఇబ్బంది లేకపోయింది. శ్రేయాస్ (5), శాంసన్ (18)ల వికెట్లు కోల్పోయినా, 13.2 ఓవర్లలోనే మ్యాచ్‌ను ముగించింది.



# పలు కుటుంబాలను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

**మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు**

**వాస్తవం : రామగిరి :**

రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామంతో పాటు బేగంపేట గ్రామంలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన పలువురి కుటుంబాలను రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పరామర్శించారు.నాగేపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన మంథని మండలం సూరయ్యపల్లి గ్రామ కార్యదర్శి శనివారపు జైపాల్, తాటి శ్రీనివాస్ గౌడ్, దూడం వెంకటస్వామి,పొన్నం మధు గౌడ్‌ల చిత్ర పటాలకు మంత్రి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే విధంగా బేగంపేట గ్రామానికి చెందిన ముత్తే అరవింద్ కళ్యాణ్ ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను మంత్రి ఓదార్చి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన మంత్రి శ్రీధర్ బాబు, వారి బాధలో పాలుపంచుకున్నారు. ప్రజాప్రతినిధిగా ప్రజలకు కష్టసుఖాల్లో అండగా ఉంటూ,బాధిత కుటుంబాలకు మనోధైర్యం కల్పి ంచారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తొట్ల తిరు పతి యాదవ్, రామగిరి మండల అధ్యక్షుడు తులసి రాంగౌడ్,పన్నూరు సర్పంచ్ చిం దం మహేష్,రామగిరి మండల మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కండె పోషం,మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి,తీగల సమ్మయ్య, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అవినాష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వాస్తవం



# 80 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే

**వాస్తవం : జూబ్లీహిల్స్**

తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఏజీ కాలనీ డివిజన్‌లో పలు ప్రాంతాల్లో సుమారు రూ.80 లక్షల నిధులతో చేపట్టనున్న రోడ్ల అభివృద్ధి పనులకు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ మంగళవారం ప్రారంభోత్సవం చేశారు. ఇందులో భాగంగా సంప్రదాయ 5వ వీధి, భాగ్యలక్ష్మి ప్రాంతం, 2వ లేన్, 3వ లేన్, 4వ లేన్ తదితర ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధికి నిధులు కేటాయించారు. ఇప్పటికే బస్తీ కమిటీ పరిధిలో తాజాగా మంజూరైన నిధులతో మరిన్ని ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏజీ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మనోజ్ కుమార్ యాదవ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక బస్తీవాసులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పుట్టపాకలో వాటర్ ప్యూరిఫై ప్లాంట్

# ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

### బాల వికాస సంస్థ సహకారంతో గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు

**వాస్తవం : మంథని**

పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని పుట్టపాక గ్రామంలో బాల వికాస సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్యూరిఫై ప్లాంట్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో స్వచ్ఛమైన తాగునీరు కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు శుద్ధి చేసిన తాగునీటిని అందుబాటులోకి తీసుకురావడం ద్వారా నీటి ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. బాల వికాస సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ వాటర్ ప్యూరిఫై ప్లాంట్ ద్వారా పుట్టపాక గ్రామ ప్రజలకు శుద్ధి చేసిన తాగునీరు అందుబాటులోకి రానుందని, ఇది గ్రామస్తుల ఆరోగ్య పరిరక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సౌకర్యాల అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని స్థానికులు అభిప్రాయపడ్డారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు వాటర్ ప్యూరిఫై ప్లాంట్‌ను ఏర్పాటు చేసిన బాల వికాస సంస్థకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కన్నూరి రాజబాబు, గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు చాట్లపెల్లి సంతోష్, మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, బాల వికాస సంస్థ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రహస్యంగా వ్యభిచారం... రంగంలోకి పోలీసులు

### చట్ట విరుద్ధ చర్యలకు పాల్పడితే చర్యలు ఏసీపీ సదానందం హెచ్చరిక

**వాస్తవం : హుస్నాబాద్ :**

రహస్యంగా సాగుతున్న వ్యభిచార గృహంపై పోలీసులు రంగ ప్రవేశం చేసి వ్యభిచార కార్యకలాపాలకు పాల్పడుతున్న నిర్వాహకురాలును, విటున్ని కేసు నమోదు చేసినట్లు ఏసిపి సదానందం పేర్కొన్నారు. ఈ కేసు కు సంబంధించిన వివరాలను ఏసిపి మీడియా సమావేశంలో వెల్లడించారు. హుస్నాబాద్ పట్టణంలోని కరీంనగర్ రోడ్డులో వ్యభిచార కార్యకలాపాలు నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు హుస్నాబాద్ ఏసిపి సదానందం ఆదేశాల మేరకు హుస్నాబాద్ సీఐ శ్రీధర్ ఆధ్వర్యంలో ఎస్సై లక్ష్మారెడ్డి మరియు పోలీసు సిబ్బందితో కలిసి సోమవారం రాత్రి వ్యభిచార గృహాలపై తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో వ్యభిచార కార్యకలాపాలకు సంబంధం ఉన్న వ్యక్తులను గుర్తించి నిర్వాహకురాలు కంసాని సుజాత 22 ఏళ్ల అమ్మాయితో అక్కన్నపేటకు చెందిన వ్యక్తితో తన ఇంట్లో వ్యభిచారం నడిపిస్తుండగా పట్టుకున్నారు. ఈ వ్యభిచారంలో నిర్వాహకురాలు కంసాని సుజాత మరియు విటుడిపై ఆక్ట్ 1956 ( ఐటిపిఏ / పిఐటిఏ)లోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు చెప్పారు. అయితే పలుమార్లు వ్యభిచారం నడిపిస్తున్న వారికి జీవనోపాధి కల్పిస్తామని చెప్పడం, ఈ పని మానుకోండి అని చెప్పినా కూడా పద్ధతి మార్చుకోవడం లేదు. సిపితో ప్రత్యేకంగా మీటింగ్ ఏర్పాటు చేసి వీళ్ళు స్వయం సమృద్ధి వైపు వెళ్లే విధంగా, కనువిప్పు కలిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ప్రాంతంలో వెలుతురు సరిగా లేదు. విద్యాసంస్థలు ఉన్నాయి. కాబట్టి మున్సిపాలిటీ వారికి లైట్లు వేయమని చెప్పడం జరిగిందన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై పోలీసుల నిఘా నిరంతరం ఉంటుందన్నారు. ఇలాంటి కార్య కలాపాల గురించి సమాచారం ఉన్నట్లయితే పోలీసులకు తెలియజేయాలని ఏసిపి సూచించారు.



# విద్య, మహిళా సాధికారత, తాగునీటి సమస్య పరిష్కారమే లక్ష్యం

**-చందుర్తిలో రూ.91.75 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం**
**-రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**వాస్తవం : చందుర్తి:** గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి, సంక్షేమాన్ని సమాంతరంగా ముందుకు తీసుకెళ్లడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వెల్లడించారు. చందుర్తి మండల కేంద్రంలో రూ.91.75 లక్షల విలువైన వివిధ అభివృద్ధి పనులను మంగళవారం ఆది శ్రీనివాస్ భూమిపూజలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.... విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడం, గ్రామంలో తాగునీటి సమస్యకు పరిష్కారం చూపడం, చిన్నారులకు మెరుగైన వసతులు కల్పించడం లక్ష్యంగా ఈ పనులను చేపట్టినట్లు తెలిపారు. చందుర్తి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అదనంగా డైనింగ్ హాల్, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.58 లక్షలు మంజూరు చేసి పనులకు ఆయన భూమిపూజ చేశారు. పేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కుటుంబాలకు చెందిన విద్యార్థినులకు నాణ్యమైన విద్యతోపాటు పోషకాహారం అందించేందుకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. చందుర్తి మండల కేంద్రంలో తాగునీటి ఇబ్బందులను తొలగించేందుకు సమీపంలోని బావుల నుంచి పైప్‌లైన్ ద్వారా నీటిని వాటర్ ట్యాంకులకు తరలించే పనులకు జిల్లా పరిషత్ నిధుల నుంచి రూ.11.75 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ పైప్‌లైన్ నిర్మాణం పూర్తయితే గ్రామంలోని ప్రజలకు తాగునీటిని అందించేందుకు మరింత వెసులుబాటు కలుగుతుందని చెప్పారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తిలో మహిళా సంఘాల భవన నిర్మాణానికి రూ.10 లక్షలతో భూమిపూజ నిర్వహించినట్లు తెలిపారు. అదేవిధంగా సుమారు రూ.12 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు. చందుర్తిలో మహిళా సంఘాల కోసం మరో మూడు భవనాలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని ఆది శ్రీనివాస్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు గొట్టె ప్రభాకర్, రుద్రంగి





వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం. ఆత్మ వేములవాడ డివిజన్ కన్వీనర్ ముస్కు ముకుంద రెడ్డి, సింగిల్ విండో ల చైర్మన్ లు గసికంటి ప్రభాకర్, ఏగోళం శ్రీనివాస్, మాజీ జెడ్పీటిసి సభ్యులు నాగం కుమార్, చందుర్తి సర్పంచ్ పులి సత్యం గౌడ్ పాల్గొన్నారు.

## 'నిశానే ముబారక్'

# ఊరేగింపులో షేక్ జాఫర్



**వాస్తవం : జూబ్లీహిల్స్**

ఫస్ట్ లాన్సర్ దర్గా హైదరాబాద్ నగరంలోని మోసబ్ ట్యాంక్ సమీపంలో ప్రముఖ దర్గా. బడా బజార్ (అహ్మద్నగర్ మోసబ్ ట్యాంక్) లో ఉన్న ప్రశాంతమైన వాతావరణానికి ఆధ్యాత్మిక కు ప్రసిద్ధి చెందింది ఇక్కడకు వచ్చే భక్తులు ఆత్మ శాంతి కోసం ప్రార్థన చేసుకోవడానికి వస్తూ ఉంటారు. ఈ దర్గాలో జరిగే ఉర్స్ అంటే సూఫీతత్వం లో సాధువు మరణించి దేవునితో ఐక్యం కావడానికి ఒక పవిత్రమైన కలయికగా (వివాహం) భావిస్తారు. కేవలం శోక దినంగా కాకుండా ఒక పండుగలా జరుపుకుంటారు. అటువంటి ప్రముఖ దర్గా ఉత్సవాలు నిర్వహిస్తున్న నిర్వాహకులు ఉర్స్ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం శ్రీనగర్ కాలనీ డివిజన్ ఎంఐఎం పార్టీ శాఖ అధ్యక్షుడు షేక్ జాఫర్ కమిటీ నిర్వాహకుల పిలుపుమేరకు ముఖ్యఅతిథిగా సయ్యద్ అహ్మద్ బడే పాక్ దర్గాతో పాటు మహమ్మద్ ఇర్ఫాన్, మహమ్మద్ ఇమ్రాన్ దర్గాలలో జరిగిన నిశానే ముబారక్ ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. షేక్ జాఫర్‌కి కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో షేక్ సలీం, అలీ, అబ్దుల్ సత్తార్ పాల్గొన్నా రు. ఇక్కడ జరిగిన అన్నదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో మైనారిటీ యువకులు, నాయకులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరులను స్మరిస్తూ సైకిల్ ర్యాలీ



**వాస్తవం : హుస్నాబాద్ :**

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు అక్టోబర్ 21 నుండి 31 వరకు జరిగే కార్యక్రమాల్లో భాగంగా పోలీస్ అమరవీరులను స్మరిస్తూ ఏసిపి సీఐ,ఎస్ఐ లు విద్యార్థులతో కలిసి సైకిల్ ర్యాలీ చేపట్టారు. మంగళవారం హుస్నాబాద్ ఏసీపీ కార్యాలయం నుండి గాంధీ చౌరస్తా, మల్లె చెట్టు చౌరస్తా మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏసీపీ సదానందం, సీఐ శ్రీధర్, హుస్నాబాద్ ఎస్ఐ లక్ష్మా రెడ్డి, అక్కన్నపేట ఎస్ఐ ప్రశాంత్, ప్రభుత్వ బాలుర పాఠశాల హెచ్ఎం, పీఈటి, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ సదానందం మాట్లాడుతూ, 1959లో చైనాకు సంబంధించిన పోలీసు సైన్యం మన దేశానికి సంబంధించిన సాయుధ బలగాలను అడ్డుకోవడానికి ప్రయత్నించిన క్రమంలో వారి ప్రాణత్యాగానికి,అమరత్వానికి చిహ్నంగా పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, విధి నిర్వహణలో వారు చేసిన సేవలను గుర్తు చేస్తూ, ఓపెన్ హౌస్, సైకిల్ ర్యాలీ, వ్యాసరచన తదితర పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. విద్యార్థుల్లో దేశభక్తి, సామాజిక బాధ్యత మరియు పోలీసుల సేవల పట్ల అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అమర వీరుల అమరత్వాన్ని కీర్తిస్తూ సైకిల్ ర్యాలీ చేపట్టామన్నారు.

## శ్రీ మత్స్యగిరి ఆలయంలో

# హుండీలు లెక్కింపు



**వాస్తవం : వలిగొండ**

మండలంలోని వెంకటాపురంలోగలశ్రీమత్స్యగిరిలక్ష్మీనర్సింహా స్వామీ ఆలయంలో మంగళవారం దేవాదాయ ధర్మాదాయ అధికారి వెంకటలక్ష్మి పర్యవేక్షణలో హుండీలు లెక్కించారు. 91 రోజులకు గాను 9లక్షల 93వేల 007రూపాయలు లభించి నట్లు ఆలయ కార్యనిర్వాహన అధికారి వెంకటయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ తుమ్మల శ్రీనివాస్, ధర్మకర్తలు, వేద పండితులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# దివీస్ వారి సేవలు అభినందనీయం



**వాస్తవం : వలిగొండ**

గోకారం జాలు కాలువ గ్రామాలలోని విద్యార్థుల పట్ల దివీస్ ల్యాబరెటరీ వారు చేస్తున్న సేవలు అభినందనీయం అని సర్పంచ్ నూతి ఇందిరా అన్నారు. మంగళవారం ప్రభుత్వపాఠశాలవిద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా ముందులు పంపిణి చేశారు. అనంతరం సుమారుగా ఒక లక్ష రూపాయలనోటుపుస్తకాలుపంపిణిచేశారు. ఈసందర్భముగావారుమాట్లాడుతూ పేద విద్యార్థుల అభివృద్ధికి దివీస్ వారు ఎంతో కృషి చేస్తున్నారని వాటిని విద్యార్థులు సద్వినియోగంచేసుకోవాలనిఅన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి నూతి రమేష్ జాలూకాల్వ సర్పంచ్ మద్దెల మంజుల సందీప్, దానయ్య, నగేష్, కృష్ణవేణి, సురేష్, గోపి, వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.